
# అభివృద్ధి వైపే జనం చూపు

- ఎగ్జిట్ పోల్స్ తలకిందులయ్యేలా కారు జోరంటున్న ఓటర్లు
- జిల్లా వ్యాప్తంగా 77.72 శాతం నమోదు
- మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 70.41 శాతం పోలింగ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 1 : కనీవిని ఎరుగని రీతిలో కారు జోరు కొనసాగుతుందని మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో తెగ చర్చలు జరుగుతున్నాయి. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు తమ కారు జోరు కొనసాగాలంటూ ఓటర్ల చర్చలతో ప్రత్యేకతను చాటుకుంటుంది. టీ స్టాల్స్ నుంచి హోటల్స్, తదితర వ్యాపార సముదాయాల్లో అంత కారు జోరు ఉంటుందని సంభాషించుకుంటున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం విషయానికోస్తే సూర్యోధయం నుంచి సూర్యస్తమయం వరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రజలకు ఎ లా మంచి చేయాలి ? ఏమి చేస్తే మరింత మహబూబ్‌నగ ర్ ఉపందని అలోచనతో చేసిన అభివృద్ధిని ప్రజలు మన నం చేసుకుంటు చర్చించుకుంటున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో గతంలో కొంటే కొంత మేరకు ఓటింగ్ శాతం తగ్గిన గెలుపు మాత్రం కారు జోరు కనిపిస్తుందని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన పని తాను చేసుకుంటు ముందుకు సాగుతున్నాడు. నియోజకవర్గంలో ఎవరికీ ఆపద వచ్చిన ఆసుపత్రులకు చేరుకొని వారి ఆరో గ్యం మెరుగుపడేందుకు అవసరమైన వైద్య సదుపాయాలను



వైద్యులు అందుబాటులో ఉంచాలని సూచనలు చేస్తున్నారు.

**మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 70.41 శాతం పోలింగ్**

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 70.41 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. ఈనెల 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలలోగా బూత్ మార్కింగ్‌లోపల ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఈమేరకు పలు ప్రాంతాల్లో రాత్రి వరకు కూడా పోలింగ్ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా 77.72 శాతం ఓట్ల నమోదు అయ్యాయి. పురుషులు 1,25,808 మంది ఉండగా 89,537ఓట్లు, మహిళలు 1,26,498 మంది ఉండగా 88,883 ఓట్లు, ఇతరులు 12మంది ఉండగా 9మంది, 37మంది ఎన్‌ఆర్‌ఐలు కూడ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓట్లు 2,52,355మంది ఓటర్లు ఉండగా 1,78,429మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో మహబూబ్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 70.41 శాతం నమోదు కావడం జరిగింది.

**ముమ్మరంగా కౌంటింగ్ ఏర్పాట్లు..**

మహబూబ్‌నగర్ నియోజకవర్గంతోపాటు జిల్లాలోని దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను పాలమూరు యూనివర్సిటీలో భద్రంగా ఉంచిన విషయం విధితమే. ఈ క్రమంలో ఈనెల 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియను చేసేందుకు గానూ జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లలో నిమగ్నంమై పనిచేస్తుంద్రు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండ అధికారులు దగ్గర ఉండి అవసరమైన సూచనలు చేస్తున్నాడు.

## ఎయిడ్స్ మహమ్మారిని నియంత్రించాలి

- పీయూ రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు



సమావేశంలో మట్లాడుతున్న గిరిజామంగతాయారు

పాలమూరు, డిసెంబర్ 1 : స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ అకాడమిక్ బ్లాక్‌లో ఎన్ఎస్ఎస్, జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పీయూ రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు, డీఎంహెంవో కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రాణాంతకరమని, ఇది ఒక అంటురోగం కాదని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి వాళ్ల జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధాన్ని కలిగి ఉండాలని, ఎయిడ్స్ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌వో కృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు 20వేల మందికి పైగా ఎయిడ్స్ కేసులు నమోదు అయ్యాయని, 2వేల మందికి పైగా ఆసరా పింఛన్‌లు వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకిన వారు వైద్యుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ, అరికట్టే విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ, డాక్టర్ భాస్కర్‌నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జరీనబేగం, డాక్టర్ తిరుపతిరావు, డీఈఎంవో ప్రోగ్రాం ఆఫీసర్స్ రవికుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, డాక్టర్ అర్జున్‌కుమార్, గాలెన్న, ఈశ్వర్, జ్ఞానేశ్వర్, వెంకటేశ్, రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీవాణి, ఇమ్మానుయేల్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

## ప్రశాంతంగా పోలింగ్

- అత్యధికంగా దివిటిపల్లిలో 1126 పోలింగ్
- అత్యల్పంగా ప్రభుత్వ పాఠశాల షాబజార్ 475

మహబూబ్‌నగర్, డిసెంబర్ 1 : జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరిగిన విషయం విధితమే. ఈ తరుణంలో నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో సాధారణ పోలింగ్ ప్రక్రియ జరిగింది. నియోజకవర్గంలో దివిటిపల్లిలోని 271 పోలింగ్ బూత్‌లో 1300 మంది ఓటర్లు ఉండగా 1126 పోలింగ్ కావడం జరిగింది. అత్యల్పంగా జిల్లా కేంద్రంలోని షాబజార్ పాఠశాలలోని 261 పోలింగ్ బూత్‌లో 475 మంది ఓటర్లు ఉండగా 264 ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.

## మండలంలో కారు జోరు

- మొత్తం ఓటర్లు 41,834
- పోలైన ఓట్లు 36,695

హన్వాడ, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికలో భాగంగా మండలంలో కారు జోరు కోనసాగింది. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కారుపై ఓటర్లు మొగ్గు చూపారు. మండలంలో మొత్తం 41,834ఓటర్లు ఉండగా 36,695మంది ఓటును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతి గ్రామంలో కారు జోరు కొనసాగింది.

## ఎయిడ్స్ మహమ్మారిపై అవగాహన

మహబూబ్‌నగర్‌మెట్టుగడ్డ, డిసెంబర్ 1 : ఎయిడ్స్ మహమ్మారి వ్యాప్తించకుండా నియంత్రించేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఏఆర్‌టీ మందులు వాడాలని, తగ్గిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారికి ప్రభుత్వం ఎయిడ్స్‌కు సంబంధించిన మందులు, రక్త పరీక్షలు ఉచితంగా ఖరీదైన సేవలు అందిస్తున్నారని రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఎయిడ్స్ రోగులకు వైద్యసేవలు అందిస్తున్న ఏఆర్‌టీ ల్యాబ్ టెక్నిషియన్ నరేశ్, పలువురికీ ఉత్తమ సేవాలకు గానూ ఘనంగా సన్మానించి, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్‌టీ డాక్టర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వర ఆలయంలో రుద్రహోమాలు

కొత్తకోట, డిసెంబర్ 1 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న దత్తకోటిలింగేశ్వర ఆలయంలో శుక్రవారం శివకోటి యంత్రాలకు రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాస మహాశివరాత్రి వరకు 15రోజులపాటు ఈ హోమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు ఉన్నారు.

## గాయపడిన యువకుడికి మంత్రి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, డిసెంబర్ 1 : రోడ్డుప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న యువకుడిని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం పరామర్శించారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకద్ర గ్రామానికి చెందిన శివ కృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి విషయం తెలుసుకున్న మంత్రి పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## అన్నదాన ప్రభువే.. శరణమయ్యప్ప..

బాలానగర్, డిసెంబర్ 1 : నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తన మార్పు తీసుకువస్తుంది. మండల కాలం 41 రోజులపాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గాణాలను వదిలి. సన్మార్గంలో నడిచేలా చేస్తుంది. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా బావిస్తుంటారు. దీక్షలో ఉన్న వారు రోజుకోసారి మధ్యాహ్నం మాత్రమే భిక్ష(భోజనం) చేస్తారు. అందుకే మాలధారులకు భిక్ష పెట్టడానికి చాలా మంది తహతహలాడుతుంటారు. స్వాములను ఇంటికి పిలిచి భిక్ష పెడితే సాక్షాతూ అయ్యప్ప స్వామి ఇంటికి వచ్చి తిన్నట్లుగా భావిస్తారు. అయితే అయ్యప్ప మాలధారులు 41 రోజులపాటు సుచిగా.. పవిత్రంగా తయారు చేసే భిక్ష తినాలి. ఇంట్లో ప్రతి రోజు తయారు చేసుకోవడం కాస్త కష్టమైన పని, ఒక్కొసారి కుదరకపోవచ్చు. అందుకే దీక్ష తీసుకున్న భక్తులు ఆలయాలు, పడి పూజలు జరిగే దగ్గరకు వెళ్తుంటారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదానం జరుగుతుంది. సంక్రాంతి జ్యోతి దర్శనం వరకు ఈ అన్నదానం కార్యక్రమం కొనసాగుతూ ఉంటుంది. అయితే అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడంలో అయ్య ప్ప అన్నదాన సేవా సమితి పలువురి ఆదర్శంగా నిలుస్తున్నది.

**స్వాములకు ఎంతో ఇష్టం..**

అయ్యప్ప అన్నదాన సేవా సమితి పెట్టే భిక్ష అంటే అయ్యప్ప స్వాములకు ఎంతో ఇష్టం.. ఇక్కడ సాంబారు, పెరుగు, రెండు కర్రీలు, చట్నీ, అప్పడాలు, ఒక మిర్చి, స్వీటు వంటి వాటితో అన్నదానం చేస్తారు. ప్రతి బుధవారం భజన కార్యక్రమం చేస్తారు. ఇలా ప్రతి రోజు 250 నుంచి 300 మంది అయ్యప్ప భక్తులకు ఇక్కడ భిక్ష అందజేస్తారు. బాలానగర్ మండలం కేంద్రంతోపాటు వేరే జిల్లా నుంచి చుట్టు పక్కాల నుంచి వివిధ పనుల కోసం వచ్చే అయ్యప్ప మాలధారులు ఇక్కడికి వచ్చి భిక్ష చేస్తారు. గడిచిన 10 సంవత్సరాల నుంచి ఉచిత అన్నదాన సేవలు అందిస్తున్నారు.

**దాతల సహకారంతో..**

అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదానం కోసం మొదట గా రూ. 6 వేలు, రూ. 8 వేలు, ఇప్పుడు రూ. 10 వేలతో నిత్యదాన్న చేస్తున్నారు. ప్రతి రోజు 300 మందికి భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3 గంటలకు బిక్ష(భోజనం), రాత్రి పూట అల్పాహారం కూడా అందుబాటులో ఉంటుంది. ప్రతి యేటా 41 రోజుల పాటు భోజనం, అల్పాహారం పెట్టనున్నారు. దే వాలయ కమిటీ సభ్యులు, నిర్వాహణ అధికారి స్టేషన్ శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి రోజు మాలధారులకు దగ్గర ఉండి అన్ని ఏర్పాట్లు చేస్తూ. ప్రతి రోజు ఎలాంటి ఇబ్బంది రావొద్దనే ఉద్ధేశంతో నిత్యాన్నదానాకి శ్రీకారం చుట్టారు. ఆలయం దగ్గర ఉండి స్వామి వారికి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794